విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 23 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాల్సిందే

- బీజేపీవి అనాలోచిత నిర్ణయాలు
- ముస్లీం మైనారిటీ, ప్రజాసంఘాల ఆందోళన
- నగరిలో పెద్దఎత్తున ర్యాలీ
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

విశాలాంధ్ర-నగరి: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నగరిలో ముస్లిం మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన కార్యక్రమం జరిగింది. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారానికి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న మైనార్టీలకు సొంతమైన వాగ్ఫార్డ్ ఆస్తులపై వక్స్ సవరణ చట్టాన్ని తీసుకురావడానికి నిరసిస్తూ నగిరిలో మైనార్టీసు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఓం శక్తి టెంపుల్ నుంచి అంబేద్కర్ స్టాచ్ వరకు ర్యాలీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వక్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ముస్లింలపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని , దేశంలో ఉన్న వక్ ఆస్తులు ముస్లింలకే సొంతమని భారత దేశమే మా దేశం అని నినాదాలతో దద్దరిల్లింది. ర్యాలీ అనంతరం మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం మైనారిటీ సంఘం నాయకులు భాషా రఫీ అహ్మదా అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మత పెద్దలు, సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడారు.

2 లో

రోడ్డు ప్రమాదాల నివారణ సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి

- బ్లాక్ స్పాట్స్ ఉన్న ఆసుపత్రుల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలకు దగ్గరలో అత్యవసర వైద్య సేవలు పొందడంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, అందుబాటులో ఉన్న బ్లడ్ గ్రూప్స్ వివరాలు, అంబులెన్స్ వివరాలు ఇలా వైద్య సేవలు అత్యవసరంగా

2 లో

ట్రాక్టర్ ప్రైవేట్ కంపెనీ బస్సు ఢీ

- 30 మందికి గాయాలు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మర్రిగుంట జాతీయ రహదారి నూతన కూడలి వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం సంభవించింది. రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని ఓ ప్రైవేట్ కంపెనీ బస్సు పుత్తూరు నుంచి 40 మంది యువతులను తీసుకుని తిరుగు ప్రయాణంలో మర్రిగుంట కూడలి వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టరు బస్సు ఢీకొన్నాయి. ప్రమాదంలో బస్సు బోల్తా పడడంతో బస్సులో ఉన్న 40 మందిలో సుమారు 30 మంది తీవ్ర గాయాలకు గురయ్యారు. సమాచారం అందుకున్న కంపెనీ సిబ్బంది, గాజులు మన్యం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హుటాహుటిన ప్రత్యేక వాహనాల్లో కొంతమందిని స్థానిక అమరాజా హాస్పిటల్ లో, మరి కొంతమందిని బాలాజీ హాస్పిటల్కు చికిత్స నిమిత్తం తరలించారు. బాలాజీ హాస్పిటల్ లో ఆధునిక వైద్యం అందకపోవడంతో అక్కడి నుంచి వారిని కూడా అమర హాస్పిటల్ కు తరలించారు. బస్సు ప్రమాదంలో క్షతగాత్రులు అందరూ కరకంబాడి అమర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు. రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు.

భూ సేకరణ, నిర్మాణ పనులు పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పిడిలు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట-పూడి, రేణిగుంట-గూడూరు, పాకాల-తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 6 లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. రేణిగుంట-తిరుచానూరు రైల్వే లైన్ లో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పనులును సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలని ఆర్డీలను ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడిలు తిరుపతి వెంకటేష్, నెల్లూరు ఎంకే చౌదరి, డెప్యూటీ తాసిల్దార్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ప్రాథమిక పాఠశాలకు 5మంది ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠ శాలగా మారుస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి మహమ్మద్ రవూఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇక నుండి ఈ పాఠశాలలో విద్యబోధనకు 5మంది ఉపాధ్యాయులు ఉంటారని దీనికి సంబందించిన పరిపాలన ఉత్తర్వులు త్వరలో విడుదల చేయనున్నట్లు చెప్పారు. స్థానిక అంగన్వాడీ లోని 5 సంవత్సరాలం పైబడిన పిల్లలను ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎన్. రేణుక, ప్రధానోపాధ్యాయులు వి.శారదమ్మకు అప్పగించడం జరిగింది. అడ్మిషన్ ఫారాలను యంఇవో సమక్షంలో అందచేసారు. పాఠశాల కు కావలసిన అన్ని వసతుల ను సమకూర్చి అభివృద్ధి చేయడం జరుగుతుంది అని యంఇవో రవూఫ్ తెలియచేస్తున్నారు.

మండలస్థాయి యోగా పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్‌లో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మండలస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ ఈ నెల 8న మహేశ్వరి యోగా యోగా సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలకసంఘ పాఠశాలలో పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో ప్రైమరీ విభాగంలో కౌషిక్‌సాయి, సుధీప్‌సాయి, నివాసిని, డింపుల్‌రాణి, ఆయూష్, గాయత్రి పాల్గొని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. హైస్కూల్ విభాగంలో ప్రత్యూష, మునిశేఖర్, జశ్వంత్, పరమేశ్వర్ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారని తెలిపారు. యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, డీన్ సుబ్రహ్మణ్యం, పీఈటీ మేఘన, ఇన్‌ఛార్జులు కల్పన, ఏవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చికాపల్లం లో పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-వెదురు కుప్పం: మండలంలోని పచ్చికాపల్లం సెక్టార్ లో ఐసీడీఎస్ సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పోషకాహార లోపాలు ఉన్న పిల్లల బాగోగులు కమ్యూనిటీ స్థాయిలో గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల పెరుగుదల పోషకాహర విద్య గురించి వివరించారు.పోషక ఆహారం, కూరగాయల తో లోగో ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వెలుగు సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవింద ధామం నిర్మాణ పనులను పర్యవేక్షించిన వీరంగారి

విశాలాంధ్ర - చంద్రగిరి: చారిత్రాత్మక చంద్రగిరిలో చేపట్టిన గోవింద ధామం పనులను గోవింద ధామం నిర్మాణ కమిటి గౌరవ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాలతో గోవింద ధామం కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ పనులను పరుగులు పట్టిస్తున్నారు. కమిటీ కాబూరు విశ్రాంత అధ్యాపకుడు నాగరాజ నాయుడు, కోశాధికారిగా ఓంకార్ భరద్వాజ ఓ పక్క నిధుల సేకరణలో బిజీగా ఉంటూ వారు కూడా పనులను శరవేగం పట్టిస్తున్నారు. దాతలు స్పందిస్తే వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి అవకాశాలు ఉంటాయని అధ్యక్ష, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం చీకటి పడుతున్నప్పటికీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి పనులు పర్యవేక్షిస్తుండటం శుభపరిణామం.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) గతంలో వక్ బోర్డు చట్టాన్ని భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1954లో తీసుకురావడం ఒక మతానికి సంబంధించి దానధర్మాల కింద వచ్చిన భూములను ఆస్తులను ఆ మతానికి సంబంధించిన మసీదులు దర్గాలో మదర్సాలు పేద ముస్లిం పిల్లలు ఆదుకోవడానికి ఉపయోగిస్తారు ఇది పూర్తిగా ప్రభుత్వాలకు సంబంధం లేకుండా వక్ బోర్డు రాష్ట్ర మరియు కేంద్ర కౌన్సిల్ సభ్యులు చూసుకుంటారు ఏదైనా సమస్య వచ్చిన బోర్డు ద్వారానే పరిష్కారం చేసుకుంటారు. ఈరోజు భారతదేశంలో విలువైన ఆస్తులు కలిగిన ముస్లిం వక్ ఆస్తులపైన బిజెపి ప్రభుత్వం తన పెత్తనాన్ని చలాయించడానికి చట్టం తీసుకురావడం జరిగింది. ఇది కచ్చితంగా ముస్లిం సోదరులను ఇబ్బంది పెట్టే చట్టమే దురదృష్టం మన రాష్ట్రంలో లౌకిక పార్టీలని చెప్పుకుంటూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయడం బాధాకరమైన విషయం. ఈరోజు కేంద్రంలో తీసుకువచ్చిన వక్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ,ఇది పూర్తిగా వక్ బోర్డు అధీనంలోనే వక్ ఆస్తులు ఉండాలని డిమాండ్ చేశారు. ఈరోజు కేంద్రంలో తీసుకువచ్చిన వక్ ఆస్తుల సవరణ చట్టం పూర్తిగా మతపరమైన ఆస్తుల్లో వక్ ఆస్తులు మత పెద్దలు వక్ బోర్డులో ఉన్న సభ్యులలో ఇతర మతస్తులను కూడా సభ్యులుగా చేర్చడాన్ని తీవ్రంగా ఖండించారు ఈ చట్టం వచ్చిన ఆరు నెలల లోపు వక్ఫ్ ఆస్తులన్నీ సెంట్రలైజేషన్ చేయాలని చెప్పారు కానీ కొన్ని వందల సంవత్సరాల భూములకు ఆస్తులకి ఎలాంటి రికార్డులు లేనప్పుడు ఏ విధంగా సెంట్రలైజేషన్ చేస్తారని కోరారు. ఇది పూర్తిగా అధిక విలువైన లక్షల ఎకరాల భూములను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని తేవడం జరిగింది ఒక పథకం ప్రకారం మైనార్టీ ముస్లింల పైన దాడులుగా దీన్ని గుర్తించవచ్చు సుప్రీంకోర్టుపైన ఇప్పటికీ నమ్మకం ఉన్నందువలన ఈ చట్టం నిలబడదని మతపరమైన ఆస్తుల్లో ఇతర మతస్తులను చేర్చడాన్ని కూడా న్యాయస్థానం తప్పు పట్టింది. కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగిరి చుట్టుపక్కల ఉన్న మసీదుల ముత్తువల్లిలు మరియు హాజరత్ మరియు మైనారిటీ నాయకులు రఫీ మజీద్ భాయ్ తమీన్ సిరావుద్దీన్ భాష జైల సైదలి ముబా అమీదు బాబు సత్తార్ తౌహిద్ జమాత్ నుంచి హర్షద్, రామతుల్లా, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ప్రజా సంఘాల నాయకులు గజేంద్ర ముత్తు జేమ్స్ శేఖర్ సిపిఎం నుంచి పేరు మాల్, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)అందించేందుకు అవసరమైన పూర్తి సమాచారాన్ని ప్రతి వారానికి ఒకసారి సిద్ధం చేయాలని ఆదేశించారు. తద్వారా ఈ వివరాలు పోలీసు,రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నట్లయితే అనుకోకుండా ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఈ దిశగా పని చేయాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలలో సత్వరమే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా జాతీయ రహదారుల అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లా లోని అన్ని మున్సిపాలిటీ లలో సమస్యాత్మక జంక్షన్స్, స్కూల్ జోన్స్, కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లైటింగ్, రంబుల్ స్ట్రిక్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ల లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 25 బ్లాక్ స్పాట్స్ జాతీయ రహదారుల్లో కలవని ఇక్కడ ప్రమాదాలు నివారణ పై నేషనల్ హైవే చేపట్టవలసిన చర్యలపై ఇదివరకే తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు.జిల్లాలో 2025 జనవరి నుండి మార్చి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 179 కేసులు నమోదు కాగా అందులో 86 మంది మరణించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్, సోలార్ లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నుండి తిరుపతికి వెళ్లే వాహనదారులకు ముందస్తుగానే సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని,జాతీయ రహదారుల వెంట క్రాసింగ్ రోడ్స్ కు ముందుగానే తిరుపతికి వెళ్లే మార్గాలను సూచించడం ద్వారా వాహనదారులకు సౌకర్య వంతంగా ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చించారు. లైటింగ్ లేనిచోట లైట్లు ఏర్పాటు చేయాలని రోడ్డు మలుపులు ఉన్న ప్రదేశాల్లో సైన్ బోర్డులు, జంగల్ క్లియరెన్స్ వెంటనే చేపట్టాలని ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా రోడ్డు దాటేందుకు(ఇల్లీగల్ క్రాసింగ్)ఏర్పాటుచేసిన రోడ్ల ను మూసి వేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారుల వెంట రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.. ఈ సమావేశం లో ఆర్ టీ ఓ నిరంజన్ రెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధారాణి, డిపిఓ సుధాకర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన తేజోవతి

విశాలాంధ్ర-రేణిగుంట: మర్రిగుంట సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షత గాత్రులను పరామర్శించిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాలెం తేజోవతి , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాక్స్ లింక్ కంపెనీ నందు వివిధ రాష్ట్రాల నుంచి మహిళలు పనిచేస్తున్నారని, ఈ సంఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని చెప్పారు. క్షతగాత్రులకు అండగా ఉంటామని తెలియజేశారు. పరామర్శించిన వారిలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి సీనప్ప, జగన్మోహన్ రెడ్డి, ఓం నాదరెడ్డి,

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	ఎస్. రీటా, డి. సత్య LP0000000211520	12-డిసెంబరు-2024 09- డిసెంబరు-24 నాటికి రూ.679067	డి.నెం. 8-5, ఎస్.నెం.384, మొగరాలపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గుడిపాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 517132, మొత్తం విస్తీర్ణం 498.75 చదరపు అడుగులు లేదా 55.41 చదరపు గజాలు. హద్దులు: ఉత్తరం: జయరాజ్ స్థలం, దక్షిణం: విన్సర్ స్థలం, తూర్పు: ఇ సెయ్యస్ స్థలం, పడమర: రోడ్డు.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 21-ఏప్రిల్-2025

తేదీ: 23.04.2025
ప్రదేశము: చిత్తూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఉచిత రేషన్ బియ్యం అందక పేదల అగచాటు

విశాలాంధ్ర– బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో ఉచిత రేషన్ బియ్యం అందక పేద ప్రజలు అగచాట్లు పడుతున్నారు. ఏప్రిల్ కోటాలో 30 నుండి 40% వరకు రేషన్ బియ్యం తక్కువగా వచ్చిందని డీలర్లు తెలియజేస్తున్నారు, ఈ కారణంగానే మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందరికీ అందించలేకపోయామని తెలియజేస్తున్నారు. బియ్యం అందని పేదలు తమకు రేషన్ బియ్యమే ఆధారమని ఈనెల తమకు ఆగచాట్లు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ కరువుప్రాంతమైన ఈ మండలంలో అనేకమంది ఈ రేషన్ బియ్యం పైననే ఆధారపడి బ్రతుకు సాగిస్తున్నారు. అప్పుడప్పుడు ఇలాంటి అంతరాయాలు తమకు మామూలేనని అయినా గాని తమకు రావాల్సిన బియ్యాన్ని వెయ్యకపోవడం బాధాకరమని వారు తెలియజేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి తమకు ప్రతి నెల బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేస్తున్నారు . ఈ విషయమై మండల డిప్యూటీ తాసిల్దార్ గారిని వివరణ కోరగా ప్రతినెల మొదటి వారంలో డీలర్లు అందరికీ బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని, పల్లెల్లో పదో తారీకు వరకు మండల కేంద్రంలో 20వ తారీకు వరకు బియ్యం వేస్తారని,బియ్యం కోట 100% అందరు డీలర్లకు సప్లై చేయడం జరిగిందని, ఎవరికి కూడా తగ్గలేదని ఆయన తెలియజేశారు. మరి పేదలకు చేరవలసిన బియ్యం ఏమైనట్లు అని రేషన్ కార్డుదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ బియ్యం విషయమై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పేదలకు న్యాయం జరిపించాల్సిందిగా మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పదోవతరగతి ఫలితాలు విద్యార్థులకు మొదటి మెట్టు

విశాలాంధ్ర-కార్వేటినగరం :పదవ తరగతి విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు.. రాష్ట్రవ్యాప్తంగా రేపు విడుదల అయ్యే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత అవ్వాలని కోరుకుంటున్నాం. పరీక్షల ఫలితాలు జీవితంలో ఒక మెట్టు నుండి ఇంకో మెట్టు కు ఎక్కే మార్గమే తప్ప అదే జీవితం కాదు. కొన్ని సందర్భాల్లో స్వల్ప మార్కులతో ఉత్తీర్ణత కాలేకపోయినప్పటికీ అధైర్య పడకుండా ముందుకు సాగేలా విద్యార్థులు ఆలోచించాలని కోరుచున్నాను. కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత కాకపోయినా నెలలోపులే తిరిగి పరీక్ష రాసుకునే అవకాశం ఉన్న విషయాన్ని విద్యార్థులు మరువకూడదు ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలి.

సస్యరక్షణ పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు

విశాలాంధ్ర–వెదురుకుప్పం: వ్యవసాయంలో సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా పంట అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా డిఆర్సి కి చెందిన వ్యవసాయాధి కారి లక్ష్మీ ప్రసన్న అన్నారు.మంగళవారం మండలంలోని అల్లమడుగు రైతు సేవా కేంద్రం పరిధిలోని బుచ్చిరెడ్డి కండ్రిగ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ సీజన్ కు ముందస్తుగా చేసుకోవలసినటువంటి జాగ్రత్తలు వివరించారు.వ్యవసాయ పనులను గురించి అనగా వేసవి దుక్కులు చేసుకోవడం ప్రధాన పొలం తయారు చేసుకోవడం, మేలైనవిత్తన రకాలఎంపిక,విత్తన శుద్ధి, వేసవిలో మినుము పెసర వంటిపప్పు దినుసుల సాగు, వంటి వాటిపై వివరించారు.అనంతరం ఈ పంట నమోదు కార్యక్రమము, కౌలురైతు సర్టిఫికెట్లకు సంప్రదించడము, రైతుల రిజిస్ట్రీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్లు చేసుకోవడము వంటి ప్రభుత్వ పథకాలను గురించి వివరించడం జరిగింది. రైతుల పొలాలను సందర్శించి మట్టి నమూనాలను సేకరించే పద్ధతిని గురించి రైతులకు పొలంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనిత,స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఎస్బిఎన్ జూనియర్ కాలేజీ విద్యార్థికి 990 మార్కులు

విశాలాంధ్ర– వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలోని పీర్జాతి పేటకు చెందిన శ్రీ బడిమల నాగయ్య జూనియర్ కాలేజ్ విద్యార్థిని జి సంధ్య నిరుపేద విద్యార్థిని ఈమెకు జూనియర్ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించింది పదవ తరగతి లోనూ ప్రభుత్వ జడ్పీ గ్యాస్ స్కూల్లో స్కూల్ ఫస్ట్ సాధించింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల మార్క్ షీట్లో మొదటి సంవత్సరం మార్కులు యాడ్ కాకపోవడంతో మరల రీవాల్యుయేషన్ లో 990 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ బడిమల జయ శేఖర్ బాబు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు 991 రెండవ ర్యాంకు కావచ్చునని తెలిపారు. ఇంతటి ఘనవిజయాన్ని ఈ విద్యార్థి అధ్యాపక బృందం కరస్పాండెంట్ ఘనంగా సన్మానించారు.

విందూరులో పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర–గూడూరు: గూడూరు మండల పరిధిలోని విందూరు గిరిజన కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పి.వో మెహ బూబి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు కాయగూరలు తృణధాన్యాలు అవి తినడం వల్ల కలిగే లాభాలను, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, గురించి వివరించింది. అంతేకాకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని , ఎక్కువగా నీరు తాగాలని, పసిబిడ్డలను ఎక్కువగా నీళ్లు తాగిస్తూ ఉండాలని, మన శరీరంలో నీటి సాంద్రత తగ్గకుండా చూసుకోవాలని, అని తల్లులకు కిశోర బాలికలకు వివరించారు. అంతేకాకుండా ఒక తల్లి గర్భం దాల్చిన రోజు నుంచి 1000 రోజులు గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి , జడ్పీహెచ్ స్కూల్ టీచర్స్ ప్రవీణ్ సురేష్, అంగన్వాడి టీచర్ కోటేశ్వరి, స్వర్ణ లత, తదితరులు పాల్గొన్నారు.

రేపు సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర–గూడూరు: ఈనెల 24 న గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎంపిడివో మధుసూదన్ రావు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ,కో - ఆప్షన్ సభ్యులు , జిల్లా ప్రాదేశిక వర్గ సభ్యులు ,అన్ని శాఖల అధికారులు , తదితరులు పాల్గొంటారు అన్నారు.

కవచ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర– వెంకటగిరి: వెంకట గిరి పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ కు చెందిన రామా రావు లక్ష్మి ప్రసన్న (43) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ సందర్భంగా మంగళవారం కవచ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది గుండు మనోజ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం కవచ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20వేలు రూపాయలను లక్ష్మి ప్రసన్న భర్త రామారావు శివ, కుమారులు పూర్ణకు అందజేసారు. ఈ సందర్భంగా గుండు మనోజ్ మాట్లాడుతూ వెంకటగిరి పట్టణంలో ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, వివాహ, మరియు మృతి చెందిన కుటుంబాలకు తమ ట్రస్ట్ ద్వారా తగు సాయం అందిస్తానని తెలిపారు. గతంలో తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమములు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దాబత్తిన విష్ణు మోహన్, నువ్వుల విఠల్ రాయల్, మధు, నాని, వంశీ పాల్గొన్నారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర– కార్వేటినగరం : కార్వేటినగరం గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపై సంరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం నివారిద్దాం

విశాలాంధ్ర – చంద్రగిరి: భూమి సంరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అధికారులు తెలిపారు. మంగళవారం మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేక్.పి. మాట్లాడుతూ భూమి పై ప్లాస్టిక్ ప్రభావం మరియు అది మానవ జీవితంపై కలిగించే నష్టాల గురించి వివరంగా తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, భూమి సంరక్షణ కోసం సంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి స్థిరత్వాన్ని మెరుగుపరచవచ్చని హితవు పలికారు. నరేందేరన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలి, సమర్థవంతంగా వినియోగించాలి అనే విషయంపై దృష్టి కేంద్రీకరించారు. ప్రస్తుత కాలంలో జీవ ఇంధన వనరులను ప్రకృతిసిద్ధంగా మార్చి ఉపయోగించే మార్గాలపై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా సస్టైనబుల్ కుకింగ్ ఛాలెంజ్, నేచురల్ డ్రైస్తో పెయింటింగ్ జీరో వేస్ట్ ఇన్నోవేషన్ కాంటెస్ట్, క్రాఫ్టింగ్ నేచురల్ పెర్ఫ్యూమ్స్ వంటి అనేక అంశాలతో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను ముఖ్య అతిథులు మరియు వ్యవసాయ కళాశాల డీన్ డా. టీ. గిరిధరకృష్ణతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. కరుణాకరన్, రెజిస్ట్రార్ డా. కె. సారథి, మరియు వ్యవసాయ కళాశాల డీన్ డా. టీ. గిరిధరకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడింది.

ప్రభుత్వ బడులలో చేరండి



విశాలాంధ్ర–కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను పనిచేస్తున్న ఉపాధ్యాయులు భారతి, బంగారమ్మ, వేణుగోపాల్, సరిత, గీత మంగళవారం పెద్ద దళిత వాడ గ్రామానికి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో ఉపయోగాలు, డీఎస్సీ ని ఎంపికైన ఉపాధ్యాయులు పాఠాలు బోధించడం, యూనిఫాం, పుస్తకాలు,మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉందని, మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. దింతో చాలా మంది పిల్లలు తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకి పంపిస్తామని ఉపాధ్యాయులకు తెలిపారు.

అధిక శక్తినిచ్చే ఆహారం తీసుకోండి:సిడిపివో

విశాలాంధ్ర-కార్వేటినగరం : గర్భవతులు,బాలింతలు, పిల్లల తల్లులు అధిక శక్తిని ఆహారం తీసుకోవాలని సిడిపిఓ పద్మ సునంద అన్నారు. కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గర్భవతులు, బాలింతలకు కార్వేటినగరంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అధిక సంఖ్య ఆహారం పదార్థాల వల్ల కలిగే శక్తిని వివరించారు. పిల్లల్లో ఉభయ కాయం రాకుండా ముందు నుంచి తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లను వివరించారు. పిల్లలు టెలివిజన్, మొబైల్ ఫోన్లో అలవాటు పడకుండా దూరంగా ఉండేలాగా, పిల్లలు తోటి పిల్లలతో కలిసిమెలిసి ఆడుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్యామిని,ఇందిరా, మండల వెలుగు ఏపిఎం, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిధిలోని పారిచెర్లవారి పాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గూడూరు డిప్యూటీ డిఇవో సనత్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వచ్చిన అవకాశాలను రెండు చేతులతో అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు లో ఉన్నతశిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి బలోపేతం చేయడం ద్వారా పేద గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించే ఆశయంతో ముందుకు పోవాలి అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ వార్షికోత్సవం వేడుకలు విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు చంద్ర, మంజుశ్రీ , మాధవయ్య , సంధ్యారాణి , శ్రీనివాసులు , లీల , కామేశ్వరి , ఆదిలక్ష్మి, నాగభూషణమ్మ , సుగుణ , సురేంద్ర , కుమార్, మస్తాన్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ షకీలా, కమిటీ సభ్యులు మరియు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

దిగువరాజుపాళెం గిరిజనులకు వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని దిగువరాజుపాళెం గిరిజన కాలనీలోని 30 కుటుంబాలకు చెందిన మహిళలు , పురుషులు మరియు పిల్లలకు మంగళవారం పీపుల్స్ వెల్ఫేర్ మరియు చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు పోతుగుంట మల్లిఖార్జున రావు మరియు ట్రస్టు సభ్యుల చేతుల మీద నూతన వస్త్రాలను పంపిణీ చేసారు. అధ్యక్షుడు మల్లిఖార్జున రావు మాట్లాడుతూ చదువుకోవడం ద్వారా పేదరికాన్ని పారదోలవచ్చు అనిపిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం చదువు కు , మరియు పేదల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని గిరిజనులకు సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను తరిమికొట్టవచ్చు అని తెలిపారు. గిరిజనులు అమాయకులని , స్వచ్ఛమైన మనసుకలిగి ఉంటారని అంటూ కేంద్ర ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారధ్యంలో గిరిజనులకు యెన్నో పథకాలను ప్రవేశపెట్టిన విషయం గుర్తుచేసారు. ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనుల పక్షపాతి అని అన్నారు. గిరిజనులకు ప్రభుత్వాలు యెన్నో పథకాలను మరియు వారి హక్కులు కాపాడటం మరియు పరిరక్షణకు యెన్నో చట్టాలను చట్ట సభలలో చేసి ఉన్నారని వాటిని తెలుసుకోండి అని సూచించారు. ట్రస్టు సభ్యులు మరియు గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

కార్పోరేషన్ ఋణాలకు అన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-డక్కిలి :డక్కిలి మండ లం లోని షెడ్యూల్డ్ కులముల వారి కి కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులముల ఆక్షన్ ప్లాన్ 25-26 సం కు వివిధ స్కీమ్స్ క్రింద ఋణము లు మంజూరు కొరకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని డక్కిలి ఎంపిడి ఓ తెలియజెసారు. జిల్లా కలెక్టరు. తిరుపతి,వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార ఆర్థిక సంస్థ, షెడ్యూల్డ్ కులముల ఆక్షన్ ప్లాన్ 25-26 క్రింద షెడ్యూల్డ్ కులముల వారికి వివిధ స్రీమ్స్ క్రింద బ్యాంకు లింక్డ్ స్కీం టార్గెట్స్ రుణముల మంజారుకు ఉత్తర్వులు జారీచేసిందని, జిల్లా కలెక్టరు , డక్కి లి మండలమునకు 28 యూనిట్లు టార్గెట్ గా నిర్ణయించియున్నారని,టార్గెట్, సబ్సిడీ ఎంత, బ్యాంకు లోన్ ఎంత, బెనెఫిషరీ కట్టవలసిన మొత్తం ఎంత, విద్యార్హతలు మొద లగు వివరములు స్కీమ్ వారీగా క్ఆయుర్వేదిక్ క్లినిక్ మరియు హెర్బ ల్ మెడిసిన్ స్టోర్ 1 (సబ్సిడీ రూ. 1,60,000, బ్యాంక్ లోను రూ. 2,20,000 లక్షలు, బెనెఫిషరీ కాంట్రి బ్యూషన్ రూ. 20,000 బిఏఎంఎస్ డిగ్రీ లేదా లైసెన్స్ పొందినఆయుర్వే ద వైద్యులు),బేకరీ మరియు కన్ఫెక్ష నరీ యూనిట్ (సబ్సిడీ రూ. 1,44,0 00, బ్యాంకు లోన్ 1,98,000, బెనె ఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.16,000- విద్యార్హత అవసరం లేదు)కోయిర్ (నార) ప్రోడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ (సబ్సిడీ రూ.1,60,000, బ్యాంకు లోన్ రూ.2,20,000, బెనెఫిషరీ, కాంట్రిబ్యూషన్ రూ. 20,000 విద్యార్హత అవసరం లేదు)మెడికల్ ల్యాబ్ - 1 (సబ్సిడీ రూ.2,00,000, బ్యాంక్ లోన్ రూ.2,75,000, బెనెఫి షరీ కాంట్రిబ్యూషన్ రూ. 25,000- డి ఎంఎల్ టి/బిఎంఎల్ టి/ఎంఎల్ టి)ప్లంబింగ్ మరియు ఎలక్ట్రిషియ న్ సర్వీసెస్ 1 (సబ్సిడీ రూ. 1,00,0 00, బ్యాంకు లోన్ రూ. 1,76,000, బెనెఫిషరీ, కాంట్రిబ్యూషన్ రూ. 15, 000- ఫ్లెంబింగ్, ఎలెక్ట్రికల్ లేదా సంబంధిత ట్రేడ్స్ లో ఐ టి వి డిప్లొ మా)సిరికల్చర్ (సిల్క్ ప్రొడక్షన్) 1 (సబ్సిడీ రూ.1,52,000, బ్యాంకు లోన్ రూ. 2,09,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 19,000 - విద్యార్హత అవసరం లేదు)సోప్, డిటర్జెంట్ అండ్ మేకింగ్ (సబ్సిడీ రూ. 1,25,000, బ్యాంకు లోన్ నిరూ. 1,76,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 16,000- విద్యార్హత అవసరం లేదు)సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్స్ సేల్స్ మరియు 'ఇన్ఫలేషన్ (సబ్సిడీ రూ. 1,56,000, బ్యాంకు లోన్ రూ.2,15,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.20,000- ఎలక్ట్రికల్/ మెకానికల్ రంగాలలో ఐటవి డిప్లొమా లేదా సంబంధిత వర్మీ కంపోస్ట్ అండ్ ఆర్గానిక్ మెన్యూర్ 1 (సబ్సిడీ రూ.1,00,00 0, బ్యాంకు లోన్ రూ. 1,38,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 13,000- విద్యార్హత అవసరం లేదు)వాటర్ రీసైక్లింగ్ మరియు ఆప్లైక్లింగ్ బిజినెస్- 1 (సిచ్చిడి రూ.1,00,000, బ్యాంకు లోన్ రూ. 1,80,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూ షన్ రూ.15,000 విద్యార్హత అవసరం లేదు)వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ 1 (సబ్సిడీ రూ.1,54,000, బ్యాంకు లోన్ రూ.2,12,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 19,000- ఎలక్ట్రికల్/ మెకానికల్ రంగాలలో %×ం% డిప్లొమా లేదా సంబంధిత అర్హత)గూడ్స్ - 1 (సబ్సిడీ రూ.4,0, 000, బ్యాంకు లోన్ రూ.5,50,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.50,0 00 -ట్పోర్ట్/ వాణిజ్య ఎల్. ఎం. ఎ. డ్రైవింగ్ లైసెన్స్)పాసెంజర్ ఆటో (4 చక్రాలు) - 1 (సబ్సిడీ రూ.3,20,000, బ్యాంకు లోన్ రూ. 4,40,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 40,000- వాణిజ్య ఎల్. ఎం. ఎ. డ్రైవింగ్ లైసెన్స్)బ్రిక్ అండ్ ఫ్లై ఆష్ బ్రిక్ ప్రొడక్షన్ 1 (సబ్సిడీ రూ. 1,50,00 0, బ్యాంకు లోన్ రూ. 2,06,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 19,000 విద్యార్హత అవసరం లేదు) ఫిష్ ఫార్మింగ్ (ఆక్వా కల్చర్) 1 (సబ్సిడీ రూ.1,40,000, బ్యాంకు లోన్ రూ. 1,93,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.18,000 - విద్యార్హత అవసరం లేదు)జనరిక్ మెడికల్ షాప్ - 1 (సబ్సిడీ రూ.2,00,000, బ్యాంకు లోన్ రూ.2,75,000, బెనెఫిషరీ కాంట్రి బ్యూషన్ రూ. 25,000 - డి. ఫార్మ్ లేదా బి. ఫార్మ్(నమోదితఫార్మసిస్ట్) జ్యూట్ బాగ్ మరియు ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్ మేకింగ్ (సబ్సిడీ రూ.1,58,0 00, బ్యాంకు లోన్ రూ.2,15,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.20,000- విద్యార్హత అవసరం లేదు)మొబైల్ ఫోన్స్ రిపేర్ అండ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్ 1 (సబ్సిడీ రూ.1,24,000, బ్యాంకు లోన్ రూ. 1,71,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూష న్ రూ.16,000 ఎలక్ట్రికల్/ మెకాని కల్ రంగాలలో ఐటివి డిప్లొమా)ఫోటోగ్రఫీ మరియు వీడియో గ్రాఫి స్టూడియో (నబ్సిడీ రూ.1,60,000, బ్యాంకు లోన్ రూ.2,20,000, బెనె ఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.20,000- కనీసం 10వ తరగతి)సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్ మరియుఇన్స లేషన్ 1 (సబ్సిడీ రూ.1,58,000, బ్యాంకు లోన్ రూ.2,17,000,బెనెఫి షరీ కాంట్రిబ్యూషన్ రూ.20,000 ఎలక్ట్రికల్/ మెకానికల్ రంగాలలో ఐటిఐ/ డిప్లొమా లేదా సంబంధిత)వాటర్ బాటిల్ రీఫిల్ మరియు ప్యూరిఫికేషన్ కియోస్క్- 1 (సబ్సిడీ రూ. 1,00,000, బ్యాంకc లోన్ రూ. 1,76,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూష న్ రూ. 15,000- కనీసం 10వ తర గతి)వాటర్ ప్యూరిఫికేషన్ మరి యు ఆర్. ఓ. ప్లాంట్ సిటప్ (సబ్సిడీ రూ.1,52,000, బంకమ్ లోన్ రూ.. 2,09,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.. 19,000 ఎలక్ట్రికల్/ మెకానికల్ రంగాలలో ఐటివి డిప్లొమా లేదా సంబంధిత అర్హత)వెబ్సైటు డెవలప్మెంట్ మరియు ఐ.టి. సర్వీసెస్ 1 (సబ్సిడీ రూ.1,00,000, బ్యాంకు లోన్ రూ. 1,57,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.14,000- కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్ మేషన్ టెక్నాలజీ లేదా సంబంధిత రంగాల లోఐటివి డిప్లొమా లేదాసమానమై న అర్హత)పాసెంజర్ ఆటో (3 చక్రా లు- ఎలక్ట్రిక్ ఆటో 4 (సబ్సిడీ రూ.4,00,000, బ్యాంకు లోన్ రూ.7,40,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.60,000)- ఎల్.ఎం. వి. డ్రైవింగ్ లైసెన్స్పాసింజర్ కార్ (4 చక్రాలు) 1 (సబ్సిడీ రూ.4,00,000, బ్యాంకు లోన్ రూ. 5,50,000, బెనెఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 50,000 - ట్రాన్స్పోర్ట్ / వాణిజ్య ఎల్. ఎం.వి. డ్రైవింగ్ లైసెన్స్)అప్లై చేయువిధా నం మరియు చివరి తేదీ:మీ దగ్గర లోని గ్రామ సచివాలయంలో డిజిట ల్ అసిస్టెంట్ ద్వారా.ఆన్లైన్ దరఖా స్తు చేసుకున్న తర్వాత, సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ సంతకంతో,అప్లి కేషన్ మరియు ఇతర ధ్రువపత్రము లతోబాటు రెండు సెట్లు ఎంపిడిఓ కార్యాలయములో ఇవ్వాలి.ఆన్లైన్ లో 10.05.2025వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చుబీఅర్హతలు:షెడ్యూల్డ్ కులముల కు చెందిన వారువయస్సు 21 నుండి 50 ఏళ్ళ మధ్యదారిద్ర్య రేఖకు దిగువన ఉం డాలి గత 5 సంవత్సరములలో షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ఎఫ్ డి సి / ఎన్ఎస్ కె ఎఫ్ డి సిలోన్స్ మరియు బ్యాంకు లింక్డ్ స్కీమ్స్ తీసుకొని ఉండకూడ దని తెలియజెసారు.కావలసిన పత్రములు,ఆధార్ కార్డు,రేషన్ కా ర్డు,కుల ధ్రువీకరణ పత్రం,డ్రైవింగ్ లైసెన్స్ (వాహనములు సంబందిం చినదైతే),జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహాకార సంఘం లిమిటెడ్, తిరుపతి.

పొదలగుంటపల్లిలో శ్రీరామనవమి వేడుకలు



విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని పొదలగుంటపల్లి గ్రామ పంచాయతీ నందు శ్రీరామరామి వేడుకలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. మొదటి రోజున రామకోటి రెండవ రోజున సీతారామ వారి కల్యాణ మహోత్సవ సుంకర ప్రకాష్ శ్రీమతి వందన చేతుల మీదుగా కళ్యాణోత్సవం జరుగును, కార్యక్రమం మూడో రోజు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని దేవుని కృపా కటాక్షాలు పొందాలని తెలియజేశారు అలాగే మూడు రోజులు అన్నదాన కార్యక్రమం సుంకర మునిరత్నం కీర్తిశేషులు,భారతమ్మ కుమారులు సుంకర ప్రకాష్ వందన, సుంకర ప్రవీణ్ శ్వేత వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి

యుక్తవయసులో బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యుక్త వయసులో బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఆర్‌డీపీ పీడీ శోభన్‌బాబు అన్నారు. శ్రీకాళహస్తి మండలం రాచ గున్నేరిలో సీడీపీవో శాంతి దుర్గ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శోభన్‌బాబు మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు, పిల్లల్లో పోషకాహారలోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 8 నుంచి మంగళవారం వరకు పోషణ్ పక్వాడాను నిర్వహించినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహార కిట్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భార్గవి, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఏపీఎం నరసింహులు, పంచాయతీ కార్యదర్శి గోవిందు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణిలు, బాలింతలు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

అపుస్మా జిల్లా సర్వ సభ సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి: అపుస్మా జనరల్ బాడీ సమావేశం తిరుపతిలోని విశ్వం టాలెంట్ స్కూల్ లో రాయలసీమ జోన్ అధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సభలో బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవలే అపుస్మా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన డి.జి. రఘునారాయణ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం సంఘం మార్గనిర్దేశంలో శక్తివంచన లేకుండా పని చేస్తాను," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అపుస్మా నేతలు కె.ఎస్. వాసు, టి. వెంకటేశ్వర్లు, రాజ గోపాల్ రెడ్డి, ఎస్.ఎం.భాష , శ్రీధర్ రెడ్డి,బీ. రవీంద్ర రెడ్డి, రామకృష్ణ రెడ్డి,విశ్వచందన్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర-సూళ్ళూరుపేట: తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట లో అత్యధిక అమెరికన్ పరికరాలతో నూతనంగా ప్రారంభించిన అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహిస్తున్నారు. అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులచే ఆధునిక పరికరాలతో కంటికి సంబంధించిన అనేక పరీక్షలను ఒక రూపాయి కూడా తీసుకోకుండా ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని పేట ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా అమెరికన్ ఐ హాస్పిటల్ డైరెక్టర్ మోదుగుల విజయకుమార్ మాట్లాడుతూ తన తండ్రి మోదుగుల పార్థసారథి పేట ప్రజలకు ఏదో సేవ చేయాలనే ఆలోచనతో ఈ హాస్పిటల్ ని ప్రారంభించారని అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందించాలని సంకల్పంతో మాత్రమే ఈ హాస్పిటల్ ని ప్రారంభించామన్నారు. మెరుగైన వైద్యం కోసం చెన్నై నెల్లూరు కి వెళ్ళనవసరం లేదని అతి తక్కువ ఖర్చుతో కంటికి సంబంధించిన అన్ని రకాల లేజర్ ఆపరేషన్లు ఈ ఆసుపత్రి నందు చేయబడునని తెలిపారు. అతి తక్కువ ధరకే కంటి అద్దములు కూడా లభించునని తెలిపారు. రెండు నెలలు కంటి పరీక్షలు ఉచితముగా నిర్వహించబడును అని పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని ఐ ఆసుపత్రి డైరెక్టర్ మోదుగుల విజయ కుమార్ తెలిపారు.

అంగన్వాడి సెంటర్ల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి:సిడి పిఓ

విశాలాంధ్ర-డక్కిలి: అంగన్వాడి సెం టర్లు లోని పిల్లలను ప్రభుత్వ పాఠ శాలల్లోనే చెర్పించాలని వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడి పిఓ షంషా ద్ బేగం తెలియజెసారు.డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు ఉన్నాయని, పై అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి సెంటర్లో చదివి న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఈ భాధ్యత అంగన్వా డీ కార్యకర్తలు సూపర్వైజర్లు తీసుకో వాలని షంషాద్ బేగంతెలిపారు.ఎం ఈఓ 2 జగదీష్ బాబు మాట్లాడుతూ మండలంలో 18 ఆదర్శపాఠశా లలను ఎంపిక చేయటం జరిగింద న్నారు ఒక్కో పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులు ఉంటార న్నారు. కలెక్టర్ నుండి మరో క్లస్టర్ పాఠశాలకు వెళ్లే పిల్లలకు 600 రూపాయలు రవాణా ఖర్చులు క్రింద పిల్లలకు ప్రభుత్వం చెల్లిస్తుంద న్నారు.ఎంపీడీఓ గుణశేఖర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందన్నారు ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశా లల్లోనే విద్యను అభ్యసించాలన్నా రు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొ న్నారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక:కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్, రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 23, 24వ తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 23న ఉదయం 9 గంటలకు శ్రీ సిటీని సందర్శించి 10 నుండి 11:30 వరకు శ్రీ సిటీ ఎండి, శ్రీ సిటీ ఎంఎస్ఎంఈ/ ఇండస్ట్రీస్ అసోసియేషన్, అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ తో సమావేశం అవుతారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు రౌతుసూరమాల వద్ద సైట్ ను సందర్శిస్తారని, శ్రీకాళహస్తి వద్ద గల క్రాఫ్ట్ క్లస్టర్ ప్రాజెక్ట్ ను సందర్శించి అనంతరం రేణిగుంట వద్ద గల ఎస్ హెచ్ జి సభ్యులతో భేటీ అవతారని తెలిపారు. 24 ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకొని 10 గంటలకు సీఎంజిల్లాలోని ఎమ్మెస్ఎంఈ ప్రోగ్రెస్ పై ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్లతో కలిసి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సెర్ప్ రివ్యూ పై ఉమ్మడి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించనున్నారని, అనంతరం రాత్రికి కడపకు బయలుదేరి వెళ్ళనున్నారనీ ఆ ప్రకటన లో జిల్లా కలెక్టర్ తెలిపారు.

జాతరలో జాగ్రత్త : ఎంపీపీ దివాకర్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ దివాకర్ అధ్యక్షతంగా మండల సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల శాఖ అధికారులు సమయాన్ని సందర్భాన్ని పాటిస్తూ సమయానికి కార్యాలయాలకు వచ్చి ప్రజలకు సేవలు అందించే కార్యక్రమం నిర్లక్ష్యం చేయరాదని అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు వేసవి తీవ్రంగా ఉండటం వలన గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడ తల ఎత్తకుండా చూడాలని త్రాగునీటి సమస్యకు అతిక ప్రాధాన్యత అధికారులు ఇవ్వాలని తెలిపారు అనంతరం మండలంలోని రోడ్లు డ్రైనేజీలు స్మశానాల కూడా మౌలిక సౌకర్యాల కోసం అధికారులు అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ ఎంపీడీవో ఇన్చార్జి గుణశేఖర్ తాసిల్దార్ జయరాములు విద్యాశాఖ అధికారులు ప్రభాకర్ రాజు ఎంపిటిసిలు సర్పంచులు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

పాత్రికేయులు సమాజ అభివృద్ధికి

బాధ్యతతో పని చేయాలి

జిల్లా ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా అని, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా భాధ్యత తో పని చేయాలని రాష్ట్ర రవాణా శాఖ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు జెడ్పి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నాల్గవ మహా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, చాలా మంది కార్గిల్ లాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలందిస్తున్నారన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించడం లో మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్ ల పిల్లలకు తన వంతు సహాయంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వం తో కలసి పని చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూరుస్తున్నారని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడులు లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, ఖచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. .చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్, మాట్లాడుతూ సమాజంలో జరిగే విషయాలను వాస్తవంగా ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయని, నియోజకవర్గంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మురళీమోహన్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో పత్రికా రంగం ముందుండాలని, సమాజం లోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు. జర్నలిస్ట్ ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భాధ్యతతో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చిత్తూరు శాసన సభ్యులు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన మొత్తం రూ.5,20,000 కు సంబంధించిన మెగా చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాత్రికేయ సంఘ నేతలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

మా బడిలోని తరగతులను ఇతర స్కూల్లో కలపొద్దు

సిపిఐ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల ఆందోళన

విశాలాంధ్ర-సత్యవేడు: మాబడిలోని కొన్ని తరగతులను ఇతర స్కూల్లో కలపొద్దని సిపిఐ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. మంగళవారం వరదయ్యపాలెం మండల విద్యాశాఖ వనరుల కేంద్రం వద్ద ధర్నాకు పూనుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ వరదయ్యపాలెం మండలం ఎంజీ నగర్ గిరిజన కాలనీలో స్కూల్ నడుస్తుంది అన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం విద్యాసంస్కరణలో భాగంగా మోడల్ ప్రైమరీ,బేసిక్ ప్రైమరీ పాఠశాల,ఫౌండేషన్ ప్రైమరీ పాఠశాల సాటిలైట్ పాఠశాలపేరుతో నాలుగు రకాలుగా విభజించడానికి పూనుకుందన్నారు.అయితే విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులను సమీప ప్రాథమిక పాఠశాలలో కలపడానికి పూనుకోవడం సబబుగా లేదన్నారు.దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులలో తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నట్టు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేయాలని యధాతథంగా పాఠశాలలు నడపాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు వద్ద రుణాలు పొందేందుకు వారు పెడుతున్న షరతులకు లోబడి విద్యా వ్యవస్థలో ఇలాంటి మార్పులు చేస్తున్నదని ఆరోపించారు.తద్వారా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి తీవ్ర సంక్షోభంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.పైగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులు డ్రాప్ అవుట్ ఎక్కువ అవుతుందని చెప్పారు.ఇందులో భాగంగా వరదయ్య పాలెం మండలంలో సుమారు 24 పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చుతున్నా రని దీనివల్ల ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఐదు కిలోమీటర్లు తెలుగు గంగ కాలవ అనేక ఏర్లు చెరువులు కాలవలు దాటుకుని వెళ్లాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.తదనంతరం ఎంఈఓకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కే చంద్ర,పాఠశాల కమిటీ చైర్మన్,మహిళలు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గూడూరు :గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఏర్పాటైవున్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవెల్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో మంగళవారం అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరవ తరగతి చదువుతున్నటువంటి శ్రేష్ఠ రెడ్డి అనే విద్యార్థి ప్రథమ బహుమతి లాప్ టాప్ సాధించగా, మూడవ తరగతి చదువుతున్న తుథి శ్రీ, ఏడవ తరగతి చదువుతున్న నందకిషోర్ రెడ్డి అనే విద్యార్థులు ద్వితీయ బహుమతిగా ట్యాబ్ సాధించారు. 162 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్లను,మిగిలిన 62 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు.ఈ బహుమతులను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఏజీఎం ఎన్. శ్రీకాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కోట శ్రీనివాసులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలలో అత్యున్నత ప్రతిభను కనబరిచారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్లు శ్రీహరిబాబు, హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, ఒలంపియాడ్ ఇంచార్జిలు మల్లి సింగ్, సాయి చందన, ప్రైమరీ ఇంచార్జ్ చందన, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ కిరణ్మయి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులకు మంగళవారం మండల విద్యాశాఖాధికారులు అంబటి బాలయ్య, భువనేశ్వరి చేతుల మీదు గా బహుమతులు, ప్రశంసాపత్రాలు అంద జేశారు. మొదటి బహుమతిగా ఎంపీ జాహ్నా వికి ట్యాబ్ అందించారు. షోయబ్ పఠాన్, మోక్షజ్ఞ, మనస్విని, సంజయ్, మునిమేఘన, ఇన్నయ్య లకు బహుమతులు అందజేశారు. ఎంఈవోలు భువనేశ్వరి, అంబటి బాలయ్య మాట్లాడుతూ... విద్యార్థులలో మానసిక ధైర్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా వారిని తీర్చిదిద్దాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జి. సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, ఏవో శివరామరాజు, డీన్ శంకర్, ప్రైమరీ ఇంచార్జి మాధవీలత, అర్చన పాల్గొన్నారు.

మహిళల భద్రతే మా బాధ్యత. ప్రతి మహిళ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి : పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: మహిళల భద్రతే మా బాధ్యత ప్రతి మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామపంచాయతీలో మంగళ వారం ఉదయం మహిళలతో ఆమె ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. తమ గ్రామానికి విచ్చేసిన సుధా రెడ్డి స్థానిక మహిళలు కర్పూర హారతులతో దిష్టి తీసి స్వాగతం పలికారు. పంచాయతీ లోని కూటమి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు శాలువాలు కప్పి, గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ప్రతి ఒక్కరిని పేరుపేరునా సుధారెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ మహాగణపతి స్వామి, గ్రామ దేవత సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతోందని, పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అఖండ దృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు ఉన్న దొంగ ఓట్లను తొలగించేందుకు మేము మా కార్యకర్తలు ఒక యుద్ధమే చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో మా పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. వారి సేవలను అభినందిస్తూ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తెలివైన వారని మంచి నిర్ణయం తీసుకుని ఉచితాలకు లొంగకుండా అభివృద్ధిని కోరుకున్నారు. మహిళల నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. మహిళల మద్దతుతోనే పులివర్తి నాని ఘన విజయం సాధించారు. మమ్మల్ని ఆదరించినందుకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకించి మహిళలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ రూ.1000 పెంచుతామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల పాటు కొద్ది కొద్దిగా పెంచుకుంటూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా రూ.1000 పెన్షన్ పెంపు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి దీనిని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఉచిత గ్యాస్ కు సంబంధించి బ్యాంకులో ఆధార్ లింక్ అయి ఉండాలి. గ్యాస్ కనెక్షన్ వారి దగ్గర ఆధార్, అకౌంట్ రెండు గ్యాస్ కనెక్షన్ కు లింక్ అయి ఉండాలి. ఎవరికైనా ఉచిత గ్యాస్ డబ్బులు పడకపోతే వీటిని చెక్ చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉచితంగా అందిస్తున్న టైలరింగ్, డిజైనింగ్, అగర్‌బత్తి, కర్పూరం, పేపర్ ప్లేట్, మొబైల్ రిపేరింగ్ వంటి స్వయం ఉపాధి శిక్షణ పొందడంతో మహిళలు స్వతంత్రంగా సంపాదిస్తూ, కుటుంబం, సమాజంలో గౌరవంగా జీవించేందుకు సహాయపడతాయని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గత ఐదు ఏళ్లుగా వాయిదా పడిన చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ నిర్మాణాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని బాధ్యతలు చేపట్టిన వెంటనే భూమిపూజ చేసి, ఆధునిక ప్రణాళికతో వేగంగా ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం శక్తి యాప్ తీసుకొచ్చినట్లు డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని కోరారు. మహిళలు పంచాయతీలోని సమస్యలు అండర్ డ్రైనేజ్, వాటర్ ట్యాంకుల శుభ్రం, ఇంటి పట్టాలు, సీసీ రోడ్లు వంటి నూతన పెన్షన్ లు, అంశాలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై స్పందించిన సుధా రెడ్డి త్వరలోనే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని పంచాయతీలను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం ముందుగా మహిళల ఆర్థికంగా ఎదుగుదలకు పెద్దపీట వేస్తుందని ఆమె పేర్కొన్నారు. మమ్మల్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి మరోసారి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

చిన్నారి తన్విక్ చిరునవ్వు పులివర్తి సుధా రెడ్డి మనసు గెలిచిన సంఘటన.

మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డికి టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మని యాదవ్ మేనల్లుడు తన్విక్ యాదవ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు.నాని అంకుల్ గెలిస్తే సైకిల్ కొని ఇస్తాను అని మామ చెప్పారు. కానీ ఇప్పటికీ ఇవ్వలేదు అని తన్విక్ చెప్పడంతో పులివర్తి సుధా రెడ్డి వెంటనే స్పందించి నువ్వు బాధపడకూడదు బాబు, నేను నీకు సైకిల్ తీసి ఇస్తాను అని హామీ ఇచ్చి, అక్కడికక్కడే సైకిల్ కొనివ్వడంతో సైకిల్‌పై ఎక్కిన తన్విక్ ఆనందంలో మునిగి పోయాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ కాలం జగన్మోహన్ నాయుడు, బిసి మండల పార్టీ అధ్యక్షుడు మని యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మనోజ్ రెడ్డి ఎం. గోపాల్ రెడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్, రఘు యాదవ్, పి.లోకయ్య ఆచారి, కోటీశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,డి సుదర్శన్ అయ్యప్ప, బాల కిషోర్, శేఖర్, వావిలూరు రాఘవ, మహిళా కార్యకర్తలు తపసి వరలక్ష్మి, ఎం అమరావతి, పులికంటి తేజవతి, సుకన్య, ఉష, కే భువనేశ్వరి, కే రాజేశ్వరి కూటమి పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జల సూచతో భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

దాతృత్వం చాటుకున్న డాక్టర్ కోటేశ్వరబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: అసలే వేసవి కాలం... ఆపై ఉక్కపోతతో భక్తుల ఇబ్బందులు. వారికి ఉపశమనం కలిగించేలా సంఘ సేవలకు డాక్టర్ వై.కోటేశ్వరబాబు మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. వేసవి కాలంలో భక్తులు ఇబ్బందులు పడుతుండటంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో సంఘసేవకులు వై.కోటేశ్వరబాబు మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం 3, 4వ గేట్ల వద్ద భక్తులకు ఓఆర్ఎస్‌ప్యాకెట్లను పంపిణీ చేశారు. దీంతో వారు ఉపశమనం పొందారు. దీంతో వారు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 364 ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. కోటేశ్వరబాబు దశాబ్దాల కాలంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయంలో భక్తుల సౌకర్యం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి భక్తుల నుండి ప్రశంసలు అందుకున్నారని అందులో భాగంగా ఆయన సూచనల మేరకు నేడు వేసవి ఉపశమనం నుండి భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు.

తక్కువ బరువు జనన స్థాయిలను తగ్గించడమే పోషన్ పక్వాడ లక్ష్యం

పోషన్ పక్వాడ కార్యక్రమంపై టాటా ట్రస్ట్ సూపర్వైజర్ సుప్రియ

విశాలాంధ్ర-సత్యవేడు:తక్కువ బరువు జనన స్థాయిలను తగ్గించడమే లక్ష్యంగా పోషన్ పక్వాడ కార్యక్రమం చేపట్టినట్టు సత్యవేడు టాటా ట్రస్ట్ సూపర్వైజర్ సుప్రియ చెప్పారు.మంగళవారం మండల పరిధిలోని కొత్తమారికుప్పం ఎంఆర్ కండ్రిగ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టాటా ట్రస్టు సూపర్వైజర్ సుప్రియ మాట్లాడుతూ పిల్లల పోషకాహార లోపం,రక్తహీనతను గుర్తించి సరి చేయాల్సి ఉందన్నారు.ప్రధానంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లుల పుష్కరణ స్థితిని మెరుగుపరిచేందుకు నిర్వహించే కార్యక్రమమే పోషన్ పక్వాడ అన్నారు.గర్భవతులు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు.అందువల్ల దీనిపై పిల్లల తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుమునుపు పోషక విలువలతో కూడిన పలు రకాల పండ్లు కూరగాయలతో పోషణ్ పక్వాడ రంగుల ముగ్గులు వేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, అంగన్వాడి కార్యకర్తలు అనిల,గౌరీ,స్వర్ణలత,మాల,మునీశ్వరి, అములు, గౌతమి,మీన,పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ముమ్మరంగా చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: వేసవి నేపథ్యంలో పాదచారుల దాహార్తి తీర్చడం కోసం జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో మంగళవారం ఐదు ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రామసేతు, బీపీ అగ్రహారం కూడలి, పొన్నాలమ్మగుడి, కొత్త పేట కార్గిల్ సెంటర్, వీఎంసీ కూడలిలో ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి శివకుమార్, తోట గణేష్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, దుమ్ము రాయల్, గరిక సురేష్, పేట చంద్రశేఖర్, చంద్రశేఖర్ రావు, పేట చిరంజీవి, లక్ష్మణ్ యాదవ్, జ్యోతీ రామ్, రవి కుమార్ రెడ్డి, నితీష్, దినేష్, ఉదయ్, హేమంత్ గౌడ్, నవీన్, మణి, సిద్దుల గారి ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పరుల సేవే పరమార్ధం :డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పరుల సేవే తన పరమార్ధమని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. శ్రీకాళహస్తి మండలంలోని నారాయణపురం, జింగిలిపాలెం, మద్దిలేడు, జంగాలపల్లి, ఎర్రగుడిపాడు... ఏర్పేడు మండలంలోని కాట్రకాయలగుంట, పాగాలి ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం 216మంది విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరులకు సేవ చేయడంలో తనకు ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అందుకోసమే తాను ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని కోటేశ్వరబాబు చెప్పారు. విద్యార్థుల ఎండ నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశ్యంతో మొదటి విడతలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2వేల మందికి పైగా విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశానన్నారు. ప్రస్తుతం రెండవ విడతలో విద్యార్థులకు మళ్లీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న ముప్పై చెట్లకు క్యూఆర్ కోడ్ లు సృష్టించి ట్యాగ్ ఏర్పాటు చేశారు. పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు, సందర్శకులు ఈ క్యూఆర్ కోడ్ లను తమ ఫోన్ ద్వారా స్కాన్ చేసినపుడు ఆ చెట్టు యొక్క పూర్తి వివరాలు ప్రదర్శించబడతాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియచేశారు. ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య మొక్కల పెంపకం ప్రాధాన్యతను వివరించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య ధరిత్రి దినోత్సవ సందర్భం, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కె.మునీశ్వర రెడ్డి కార్యక్రమానికి అవసరమైన క్యూఆర్ కోడ్ లను తయారు చేసి ట్యాగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తానయ్య, రమాదేవి, శ్రీకర్, జయసింహా,డిల్లీ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధరిత్రిని కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత : స్వమాక్స్ సిఇవో సంగీతం విశ్వనాథ్

విశాలాంధ్ర - చంద్రగిరి: కలుతమైపోతున్న ధరిత్రిని (భూమిని) కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని స్వమాక్స్ సిఇవో సంగీతం విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం చంద్రగిరి లో స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం . (స్వమాక్స్) ఆధ్వర్యంలో చంద్రగిరి స్వమాక్స్ కార్యాలయము లో ప్రపంచ ధరిత్రి దినోత్సవము ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమం స్వమాక్స్ అధ్యక్షతన జరిగినది. ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని ఉద్దేశించి స్వమాక్స్ సి. ఈ. ఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ సర్వమానవాళికి ఆధారమైన భూమి ఎన్నో విధాలుగా చెడిపోయి ఉన్నదని తెలిపారు. మానవుని అవసరాలకు, అత్యాసకు మన భూమి మట్టి అన్ని విధాలుగా కొలుషితమైనదని అందులో ముఖ్యంగా మనం వినియోగించే ప్లాస్టిక్ ఉత్పత్తుల వలన చాలా వరకు భూమి నీరు కలుషితమై పోతున్నదని తెలిపారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత బాధ్యత తో ప్లాస్టిక్ రహిత జీవనానికి, రసాయన ఎరువులు లేని వ్యవసాయాన్ని చేపట్టాలని, ప్రతి వ్యక్తి వారి గృహ పరిసరాలలో విరివిగా మొక్కలు నాటి భూమిని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ప్రస్తుతం ఉన్న భూ

కాలుష్యాన్ని నీటి కాలుష్యాన్ని తగ్గించి మానవాళి రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది పి. సుబ్రహ్మణ్యం, ప్రశాంత్, వినోద్, యశోద, కౌసల్య, మహిళా సభ్యురాలు పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు గ్రామస్తులు సహకరించాలి

అవగాహన సదస్సులో జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్

విశాలాంధ్ర -సత్యవేడు: దాసుకుపం రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వేకు గ్రామస్తులు సహకరించాలని జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కోరారు. మంగళవారం దాసు కుప్పం గ్రామసచివాలయ ప్రాంగణంలో భూముల రీసర్వేపై స్థానిక ఇన్చార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ రీసర్వేను పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. దాసుకుప్పం రెవెన్యూ పరిధిలోని 260 ఎకరాలను రీసర్వే చేయడం జరుగుతుందన్నారు.భూములకు సంబంధించి,ఇంటి స్థలాలకు సంబంధించి వారి వారి రికార్డులు అనుసరించి సర్వే చేయడం జరుగుతుందన్నారు.ఎక్కడైనా విస్తీర్ణంలో తేడాలు వచ్చిన రెవెన్యూ రికార్డుల ప్రకారం పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించడం జరుగుతుందన్నారు.రీసర్వే వల్ల రైతులకు వారి భూముల విస్తీర్ణం నమోదు చేయడంతో పాటు హద్దురాళ్ళు నాటుతామన్నారు.అందువల్ల రెవెన్యూ శాఖ చేపట్టిన రీసర్వేకు గ్రామస్తులు పూర్తిగా సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి,లోకయ్య రెడ్డి, జగన్నాథ రెడ్డి,డిఐఓఎస్ ప్రసాద్ రావు,ఇంచార్జ్ ఆర్ఐ సురేష్,వీఆర్వో శేఖర్,మండల సర్వేయర్ చంద్రశేఖర్,సర్వేయర్లు రజిని,గిరి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర -గూడూరు : గూడూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో దారిత్రీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ రొటే రియన్స్ శ్రీ కంటి రామ్మోహనరావు,ఎల్లసిరి గోపాలరెడ్డి లు క్రీడా పోటీల్లో రాష్ట్ర జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి,ప్రోత్సాహ నగదు బహుమతులను అందజేశారు.అనంతరం విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల హెచ్ఎంను,పీడీ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని, మేము కూడా ఈ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి,ఈ స్థాయిలో కి వచ్చి పేద విద్యార్థులకు సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు., క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి లక్ష్మి, భారతి, పిడి విజయలక్ష్మి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భజన గురువులకు ఘన సన్మానం

విశాలాంధ్ర -గూడూరు : గూడూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న టిడ్కో ఇళ్లలో ఉన్న ప్రాచీన జానపద కళా నిలయం వ్యవస్థాపకులు పండరి భజన గురువు టి.వి.కృష్ణ దాస్ ఆధ్వర్యంలో భజన గురువులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పండరి భజన గురువు టి.వి. కృష్ణ దాస్ మాట్లాడుతూ పల్లెల్లో ఈనాటికీ మానవ సంబంధాలు బతికి ఉన్నాయంటే అలనాటి జానపద కళలు కారణం అన్నారు. జానపద కళలు మన సంస్కృతికి నిదర్శనాలు అని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా చెక్క భజన లో ప్రతి భ చూపిన గురువులు గంగ దేవర మహానందయ్య, గోటూరు సుబ్బారాయుడు , ఎం.రామాంజనేయులుకు జ్ఞాపికలు అందచేసి ఘనంగా సన్మానించారు.

జడ్పీ హైస్కూల్‌లో మరమ్మత్తులు

విశాలాంధ్ర- నాయుడుపేట: తిరుపతి జిల్లాలోని నాయుడుపేట జడ్పీ బాయ్స్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం చేసేందుకు రేకుల షెడ్డు, వాటర్ ట్యాంక్, వంటశాలకు వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ మరమ్మతులు చేశారు. నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజుగోపాల్, సెక్రెటరీ రామ్మోహన్, పసల హరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర -గూడూరు : గూడూరు పట్టణంలోని పడమర గూడూరులో గల జి.ఎస్.రాయలు మున్సిపల్ హైస్కూల్ కు రోటరీ సభ్యులు, పూర్వ విద్యార్థులైన బాలకృష్ణంరాజు, ఆర్. వి.సుబ్రహ్మణ్యం, వారి స్నేహితులు మల్లికార్జున్, మహీధర రెడ్డి రోటరీ క్లబ్ ద్వారా ప్రింటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ రోటరీ క్లబ్ ద్వారా ప్రింటర్ ను స్కూల్ కు అందివ్వడం సంతోషంగా ఉన్నదని గతంలో కూడా తమ క్లబ్ ఈ స్కూల్ లో అనేక అభివృద్ధి పనులను చేశామన్నారు. బాలకృష్ణ, ఆర్. వి.సుబ్రహ్మణ్యం, డా. ఎస్.వి.నాగేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ తామంతా ఇదే స్కూల్ లో చదివి ఈ స్థితికి వచ్చామని తమ స్కూల్ అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం తమకు చాలా సంతోషంగా ఉన్నదని భవిష్యత్తులో కూడా ఈ స్కూల్ కు తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ రోటేరియన్ దశరథరామిరెడ్డి, రత్నం, మల్లు విజయకుమార్ రెడ్డి,సురేష్ రెడ్డి, రాం ప్రసాద్,బలరాం రెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మృదుల, అధ్యాపకులు, విద్యార్థులు , పాల్గొన్నారు.

"ఇందిరమ్మ కాలనీలో స్వచ్ఛభారత్ "

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రలోని ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. విశాలాంధ్ర దినపత్రికలో 'పడకేసిన పారిశుధ్యం' అనే శీర్షికన ఇంద్రమ్మ కాలనీలో అపరిశుభ్రత గురించి వచ్చిన కథనం మేరకు బైరెడ్డిపల్లి పంచాయతీ అధికారులు సదాశివయ్య సర్పంచ్ వెంకటేష్ స్పందించి చర్యలు తీసుకున్నారు. పారిశుద్ధ కార్మికుడు కృష్ణప్ప మరణించడంతో పంచాయతీలోని పనులు కొద్దిగా ఆలస్యం అవ్వడం నిజమే నని తక్షణమే చర్యలు తీసుకొని మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారుతెలిపారు. ఇకమీదట పంచాయతీలో పారిశుద్యం పడకేయదని ఆశాభావం వ్యక్తం చేద్దాం.

మే 13, 14.వ తేదీల్లో చిత్తూరులో గంగ జాతర

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నగరంలో వచ్చేనెల 13 ,14 తేదీల్లో గంగ జాతర నిర్వహించనున్నట్లు జాతర నిర్వాహకులు సీకే లావణ్య తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా చిత్తూరు గంగ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల పొన్నమ్మ ఆలయ కుంభాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. వచ్చే నెల ఆరో తేదీన చిత్తూరు గంగజాతర చాటింపు కార్యక్రమం జరుగుతుందని, తదుపరి మే 13వ తేదీన అమ్మవారి ప్రతిష్ఠ అదేరోజు అమ్మవారికి అంబలి నైవేద్యం ఉంటుందని, 14 వ తేదీ సాయంత్రం ఓం శక్తి భక్తులు విన్యాసాల మధ్య అమ్మవారి నిమజ్జనం జరుగుతుందని చెప్పారు. జాతర సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృత కార్యక్రమాల సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతరలో చిత్తూరు నగరవాసులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు వెంకటేష్ , రవి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వివి లెనిన్ కు సిపిఐ నివాళి

విశాలాంధ్ర- చిత్తూరు: కామ్రేడ్ వి ఐ లెనిన్ 155 జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూల హారం వేసి సిపిఐ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ 1917 లో రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవానికి లెనిన్ సారధి వహించారు తొలి కార్మిక వర్గం రాజ్యం కోసం సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన నాయకుడు కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు, సమ సమాజం కోసం కార్మిక రాజ్యం కోసం కామ్రేడ్ కారల్ మార్క్స్ సలహాలను తీసుకొని విప్లవబాట నడిచిన మహా మనిషి కామ్రేడ్ లెనిన్ అన్నారు కామ్రేడ్ లెనిన్ ఆశయాలను కొనసాగిద్దాం , మార్క్సిజం లేనిన్ నిజం వర్ధిల్లాలి, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే. మణి, వి సి గోపీనాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర కే.రమాదేవి,ఏం విజయ కుమార్,లతారెడ్డి, దేవయాని, నటరాజ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ లో చిక్కుకున్న ఐదుగురు భక్తులు

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్: తిరుమలలో మంగళవారం ఉదయం ఐదుగురు భక్తులకు పెను ప్రమాదం తప్పింది భక్తులతో పైకి వెళ్లాల్సిన లిఫ్ట్ ఒక్కసారిగా ఆగిపోయింది దీంతో లిఫ్ట్ లో ఉన్న భక్తులు ఆందోళనకు గురయ్యారు ఈ ఘటన తిరుమలలోని గోవింద నిలయం వద్ద చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే లిఫ్ట్ లో సాంకేతిక సమస్యలు కారణంగా మధ్యలో లిఫ్ట్ ఆగిపోగా ఐదుగురు భక్తులు అందులోనే చిక్కుకున్నారు దాదాపు లిఫ్ట్ 20 నిమిషాలు పాటు మధ్యలో నిలిచిపోవడంతో అందులో ఉన్న భక్తులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ఉన్నారు ఎట్టకేలకు స్థానికంగా ఉన్న సిబ్బంది స్పందించి లిఫ్ట్ తలుపులు తెరచి భక్తులను సురక్షితంగా కిందకు దించారు దీంతో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు .

పోషణ్ పక్వాడ పట్టిషంగా అమలు

అనీమియా నివారణకు కృషి - పిల్లల పోషకాహారం పై అవగాహన కల్పించిన కలెక్టర్

పోషకాహార లోపం నివారణ లక్ష్యంగా పోషణ పక్వాడ - జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని వసంతబాయి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : పిల్లలు, యుక్త వయసు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార స్థితిని ఎప్పటి కప్పుడు సరి చూసుకొని పోషకాహార లోపం లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవం పోషణ్ పక్వాడ పై జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ తో కలిసి జిల్లా వ్యాప్తంగా చక్కగా పోషణకు సంబంధించిన 14 రోజులు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, నోడల్ డిపార్ట్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడి పరిధిలో గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల లోపు వరకు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుంచి స్కానింగ్, హిమోగ్లోబిన్ చెకప్, టీకాలు, ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడడం వలన ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని, అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాకార కిట్స్ సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తలదని తెలిపారు. ఆశ, ఏఎన్ఎం వర్కర్లు వారి పరిధిలోని గర్భం దాల్చిన మహిళలకు పౌష్టికాహారం గురించి తెలియ జేయాలని, సాధారణ ప్రసవాలకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తూ హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వయసు, ఎత్తుకు తగిన బరువు, అధిక బరువు వలన పిల్లలు ఊబకాయంకు గురి అవుతారని ఆహారపు అలవాట్ల మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి తిరిగి తల్లి అయ్యేంతవరకు అన్ని సౌకర్యాలు, వారిలో పోషణ స్థితిని పెంపొందించే దిశగా చర్యలు చేపడుతున్నామని, చిన్నపిల్లలకు 6 నెలల వరకు తల్లిపాలు తాగించడం అలవాటు చేయించాలని గ్రామస్థాయి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల ఏప్రిల్ 8 నుంచి 22 వరకు గ్రామస్థాయిలో స్థానికంగా ఉండే మహిళా సంఘాల సమన్వయంతో ఆరోగ్య స్థితిని తెలుసుకొనేలా అనేక కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం తర్వాత శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి డిపార్ట్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిపిఓ శాంతకుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికార విజయకుమార్ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సహకారంతో

లో- వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ 19 వ వార్డు బీడీ కాలనీ, జి జే ఎన్ నగర్ , హిమజా కాలేజ్ ఎక్స్టెన్షన్ లోని ప్రజలు గత ఐదు సంవత్సరాల నుండి విద్యుత్ లో వోల్టేజ్ కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. లో వోల్టేజ్ కలిగిన ఇబ్బందిని స్థానిక పుత్తూరు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గాలి జీవ రత్నం నాయుడుకి స్థానికులు విషయం తెలియజేయగా ఆయన తక్షణం ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దృష్టికి తీసుకుని వెళ్ళి తెలియజేశారు. ఈ విషయం తెలియజేసిన వెంటనే ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పు త్తూరు పట్టణ ఏ ఈ సి.జయసాయితో మాట్లాడి 100 కేవీ డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించినందుకు 19 వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ కృష్ణకుమార్, బీడీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కి, విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మాన్ దేవా, ఏ ఎల్ ఎం సురేష్, కాంట్రాక్టర్ రామ్మూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీకి ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ తిరుపతి ద్వారా మెగా డిఎస్సి పరీక్షల కొరకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వడునని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమము, సాధికారత అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షల్లో అర్హత సాధించిన వారికి తిరుపతి జిల్లా వాసులకు మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టి, ఈబీసీ కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డిఎస్సి పరీక్షల కొరకు ఉచిత ఆన్ లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వకరించబడునని తెలియజేసియున్నారు. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు ఆశక్తిఉన్నవారు ఈ శిక్షణ కొరకు ఏప్రిల్ 24లోపు దరఖాస్తులు చేసుకునవచ్చునని టెట్ పరీక్షల్లో అర్హత సాధించిన మార్కులు పత్రము, 10వ తరగతి, ఇంటర్, బిఈడి, డిఈడి, నివాస, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమము, సాధికారత అధికారి కారాలయము, తిరుపతి జిల్లా (కలెక్టరేట్ కారాలయ భవన సముదాయము, బిబ్లాక్, మూడవ అంతస్తు, పద్మావతినిలయము, తిరుచానూరు. తిరుపతి లేదా బీసీ స్టడీ సర్కిల్, డోర్ నెం- 4-171/2, నోబెల్ హై స్కూల్, మొదటి క్రాస్, శ్రీ కృష్ణనగర్, ఎమ్ఆర్ పల్లి, తిరుపతి నందు మీ దరఖాస్తులు అందించాలని మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు పత్రాలను స్వీకరించబడతా యన్నారు. వివరాల కొరకు, 9441456039 9346221553 నేరుగా సంప్రదించగలరని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమము, సాధికారత అధికారి రాజేంద్రకుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలియజేశారు.